


# హైవే

రమణాజీవి

**ప్రయాణానికి ముందు...**

ప్రయాణానికి ముందు మీకు కొన్ని విషయాల్ని వివరించాలి. ఇప్పుడు మనం ప్రయాణించబోయేది హైవే మీద. జాగ్రత్తగా వినండి సుమా! ఇక్కడ వేగం వంద కిలోమీటర్లకు తక్కువుండదు గంటకు. ఏ చిన్న యాక్సిడెంటయినా మొత్తం వాహనం, మనుషులు అంతా పచ్చడి... పచ్చడి....

ఇది చాలా కర్కశమైన ప్రయాణం... గుర్తుంచుకోండి.

మనల్ని దాటిపోవడానికి మన వెనక వచ్చే వాహనాలు ప్రయత్నిస్తాయి. దానికి మాత్రం మనం అనుమతించకూడదు. ఇక మనం వెనకపడిపోయినట్టే. కానీ మనం మాత్రం ముందున్న వాహనాల్ని దాటి పోవడానికి అనుక్షణం ప్రయత్నించాలి. ఎట్టి పరిస్థితుల్లో వేగాన్ని తగ్గించకూడదు. అందరూ రెడీయా? బెల్టులు బిగించుకోండి! రెడీ వన్... టూ... త్రీ...

పేగు తెగింది!

నేలను చీల్చిన చిగురు!!

చీకటి సంచిని పగలగొట్టి వెలుగులోకి దూకిన తొలికేక!

జుయ్! గాలిని కోసుకుంటూ... వాతావరణాన్ని చీల్చుకుంటూ... ఫిఫ్త్ గేర్... వేగం... వేగం.. తొక్కు యాక్సిలేటర్...

దిక్కులన్నీ నిన్ను ఆశీర్వదిస్తూ... కొత్త వెలుగును రహదారి స్వాగతిస్తూ... రహదారికి అటూ ఇటూ వేగంగా వెనక్కి పోతున్న ఋతువులూ... కాలాలూ...

పాకటం నడకలోకి పరిణమిస్తూ.. ఆటలు... పాటలు... బుడిబుడి నడకలు...

శూన్యంలో ఆలోచనల్ని పేరుస్తూ.. అమాయకత్వాన్ని తెలివితేటల మూసలోకి ఒలికిస్తూ...

చదువు ఓ విష కషాయం... గింజుకుంటూ ఏడుస్తున్న బాల్యాన్ని కాళ్ళూ చేతులు పట్టుకుని బళ్ళో పడెయ్యటాలు... కదలకుండా చుట్టూ నలుగురు పిల్లలు జైలు గోడల్లా... పలకల మీద రాసుకుంటూ...

ఆటలు అమృత ప్రాయం... నిక్కరు జేబు నిండా గోలీల సవ్వాళ్ళు, ప్రపంచ విజేతలు సిగ్గుపడేలా...

పద... పద... అదిగో!

బాల్యం రోడ్డుకడ్డంగా... గోడలా... పోనీ... కొట్టు! నూటాముప్పయి కిలోమీటర్ల స్పీడ్‌తో కొట్టు. అప్పుడే దాన్ని ఛేదించగలిగేది. ఊ! పోనీ... స్పీడ్...స్పీడ్.. ఇంకాస్పీడ్!!

శబాష్!

బాల్యాన్ని కూల్చేశాం... అమాయకత్వపు వీపు మీంచి ఎగిరి దూకేశాం.

ఫ్ర్యాపా లోంచి గొంగళిపురుగు! ప్రపంచంలో... ఏం సువాసనలు! కొత్త కొత్త వాసనలు!! ఆహా!!!

నిటారుగా నిలబడ్డ వయొలిన్‌లు... శరీర వృక్షానికి కొత్త కొత్త కాపులు. ముట్టుకుంటే రగులుకునే రాగాలు... గాలి తగిలినా జలజల రాలే పూలగీతాలు.. అగ్నిపర్వతాలు వెదజల్లే తడి లావాలు. రాత్రంతా ఏమీ అర్థం కాని అనుభూతులు... నల్లటి ఆకాశం నిండా మిరిమిట్లు గొలుపుతూ ఉల్కాపాతాలు...

సుదీర్ఘమైన రాత్రులు... గాలిలో తేలిపోయే కలలు... శిఖరాల నుంచి లోయల్లోకి మెత్తగా జారిపోవటాలు.. ఎంత పరిగెత్తినా ఓ అంగుళం కూడా కదలనట్టు కలలు...

హఠాత్తుగా గాలి మొత్తంలో ఏదో కొత్తదనం! ఏం జరిగింది?

అదుగో! యవ్వనం సీతాకోకచిలుక!!
అరే! లోకమే మారిపోయిందేమిటి?
శృతి చేసిన శరీరవీణలు!

రంగులు...రంగులు... చెప్పనలవికాని రంగులు...

సీతాకోకచిలక వాహనం మీద వాలింది. వాహనం వీపు నిండా ఇంద్రధనుస్సుల పరావర్తనాలు. ఇప్పుడు మా వాహనం ఓ పరిమళ భరిత సుగంధ రథం!

కళ్ళనిండా ఓ కొత్త దృష్టి. చెవులనిండా ఎన్నడూ వినని రాగాలు. ఒక్క స్పర్శకే కోటి గొంతుల్ని మొలిపించుకునే చర్మం!

మాటల్లో పడి వేగం తగ్గుతోంది.. తొక్కు ఆక్సిలేటర్! వెనక నించి ఏదో వాహనం!! పోనీ స్పీడ్! స్పీడ్!! ఇంకా స్పీడ్!!!

వెనుక వాహనం ! అదేంటి పూలరథం!! ఎప్పుడూ ఎరగని పూలు! ఇన్నాళ్ళూ ఎక్కడ దాగి ఉన్నాయో! దానికెలా దొరికాయి? ఎట్లా అలంకరించుకుందో!

వేగం... వేగం... ఆలోచనలు, అనుభూతులు తర్వాత —ముందు వేగం...

పూలరథం మమ్మల్ని దాటలేకపోయింది. అయితే విచిత్రంగా ఆ పూలరథంలోంచి ఓ నిచ్చెన మా వాహనం మీద పడింది. కొందరు అమ్మాయిలు... సీతాకోక చిలకల్లాంటి అమ్మాయిలు పువ్వుల్లాంటి చేతుల్తో మా వాహనంలోకి వచ్చేశారు. గాలికి రెపరెపలాడుతున్న లంగా ఓణిల్తో. కొందరు నూనూగు మీసాల అబ్బాయిలు కూడా.

అది ఆనందానికి పరాకాష్ఠ! చెలరేగి విరబోసుకుని నర్తించే రాత్రులు.. నేలను చీల్చే తీవ్రతలు...

అరచేతుల్లో విద్యుత్తు.. వేళ్ళ కొసల్లో జ్వాలా శిఖలు... చూపునుకూడా ఓ స్పర్శగా మార్చేసే ఇంద్రజాలాలు...

కాలం ఘనీభవించిన రోజులు!

కాలం ఘనీభవించినా ఫర్వాలేదు. వేగం మాత్రం తగ్గకూడదు. స్పీడ్... స్పీడ్... ఇంకా స్పీడ్...

అదుగో సిద్ధాంతాల రహదారిలోకి అడుగు పెడుతున్నాము. జీవితం గురించి ఇంత వరకు తెలీని సరికొత్త అర్థాల్ని తెలుసుకోబోతున్నాము.

ఆహా! అసలు ఆనందం ఇప్పుడుంటుంది. అందమైన ఆడపిల్ల కంటే ఎక్కువ రంగులు వాళ్ళ స్వంతం! రకరకాల సిద్ధాంతాల వాళ్ళు. రంగురంగుల వాహనాల్లో... వొచ్చేస్తున్నారు. కొందరు ముసుగుల్లో... కొందరు పుస్తకాల మొహాల్తో... దగ్గరికి వచ్చేశారు.

ఇన్ని రంగుల్ని ఫెడేల్.. ఫెడేల్ మని మా వాహనంలోకి చల్లేశారు... మాలో చాలా మంది రకరకాల రంగుల్లోకి మారిపోయారు.

కొత్త జీవితం ప్రారంభమయినట్టు అనుభూతి!!

చర్చించే ఋతువు వచ్చేసింది.

మెదడుకు మేతలు! సుదీర్ఘంగా శాస్త్రాధ్యయనాలు.. జ్ఞాన నిరూపణలు... ఆత్మశోధనలు... అంతంలేని రాత్రుళ్ళు.... అంతులేని చర్చలు.... పరిశోధనలు...

వీటన్నిటి మధ్యలో జీవితం గడపడానికి చిల్లర ఉద్యోగాలు... ఆఫీసుల్లో కత్తియుద్ధాలు...

ఏదన్నా కానీ వేగం ... వేగం తగ్గడానికి వీల్లేదు.

స్పీడ్... స్పీడ్...

అందరికీ కలిసి ఓ గంపెడు పిల్లలు పుట్టారు. వాహనంలో ఎంతో కాలానికి అమాయకత్వం వాసన.

చిగురు పాదాలు.. పూరేకుల అరిచేతులు... ఉపనయనాల కాలం ప్రవేశించింది. పిల్లలందరికీ గుండ్లుచేసి.. తలంట్లు పోసి.. బయటికి తీయండి తాళాలు... తిప్పండి పిల్లల తలల్లో పెట్టి.

ఒక్క తాళమూ పట్టడం లేదా... తాళాలు ఎప్పుడూ పట్టవు. తలల్లో తాళంచెవి పట్టేలా రంధ్రాలు కొట్టండి. తరతరాల వారసత్వ సంపద ఈ నాగరిక తాళాలు!

కానియ్యాలి!... త్వరగా... ముహూర్తం మించిపోతుంది. పిల్లలకి కీ ఇవ్వండి... వీపులు తెరిచి బ్యాటరీలు కుక్కండి... పుస్తకాల్తో తొక్కించండి.. కంప్యూటర్లతో కాచేయించండి.. రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో తోసెయ్యండి... వూ! కానివ్వండి!!

మీ పాత రోజులు అనుకున్నారా... ఓ పలకా... ఓ బలపం... జేబులో రెండు నూగు జీడీలు...

చండా మార్క్ స్కూళ్ళలో ముండా చదువులు ఇవి!

ఇది ఫ్లాపీల యుగం... పెప్సీల జగం...

జీవితానికి కావలసిన మొదటిది కెరీర్...

రెండవది కెరీర్.. మూడవది కెరీర్...

నీ ఎమ్మేలూ. బియ్యేలూ... పైసాకు కొరగావు ఇక్కడ! 'ఎంసెట్లూ' 'ఎంబిఏ'లూ — 'ఐపిఎస్'లూ, 'ఐఎఎస్'లూ .. మిస్సైలూ...

తిప్పు పిల్లల్ని క్రషింగ్ మిషన్‌లో... అదృష్టం బాగుంటే ఏ డాక్టరో... ఇంజనీరో అయి బయటకొస్తారు. లేదూ ఆ అనుభవం జీవితంలో అన్ని కష్టాల్నీ తట్టుకునే శక్తి నిస్తుంది.

మధ్య వయస్సులో పూలు... కలలు.. కల్ కీ బాత్!

అనుభూతులకూ, ఆహ్లాదాలకూ గుడ్‌బై!!

శాలరీ ఇంక్రిమెంట్ ఎంత అందమయింది ప్రపంచంలో! ఇంద్రధనుస్సుల కంటే అందమైనవి కరెన్సీ నోట్లు.

సూర్యోదయాలు... పౌర్ణమి చంద్రుళ్ళూ ఎందుకు పనికొస్తారు, పచ్చ నోట్ల ముందు?

ఏమయినా చెయ్యి... ముందు డబ్బు సంపాదించు.. విజయాన్ని సంపాదించు. కీర్తి సంపాదించు. ఎవరి భుజం మీద నీ చెయ్యి ఉందో వాడి తలే నరికేసెయ్.. అవసరమైతే...

నువ్వు చూడాల్సింది నీ సోదరుల్లో కౌరవతనాన్ని మాత్రమే.. వెయ్ బాణం... ముసలి

## అర్బాజ్ నా ఫేవరెట్ నటుడు



అంటున్నది అర్బాజ్‌ఖాన్ భార్య, మోడల్ ప్లస్ వీజే మలైకా, "నా నట జీవితాన్నీ దాంపత్య జీవితాన్ని సమానంగా, ఆనందంగా మెయిన్‌టెయిన్ చేస్తున్నానంటే కారణం నా భర్తే! ఒక్కోసారి రెండేసి వారాలు కనబడకుండా ఉన్నా "నీ ఉద్యోగం అటువంటిది. ఏమీ పరవాలేదు" అంటారు. ఒకే వృత్తిలో ఉన్నవారు పెళ్ళిచేసుకుంటే, వృత్తిపట్ల ఉన్న అవగాహనతో చాలా ఆనందంగా జీవితం గడుపుతారని తెలుసుకున్నారు. 'ప్రేమ అనేది ఓ మొక్కలాంటిది. దానికి పోషణ కావాలి' అనిచెప్పారు. అది గుర్తుంచుకుని నా బాధ్యతలు నిర్వర్తిస్తూ సంతోషంగా ఉన్నాను. అన్నిటికంటే నాకు నా భర్తే ముఖ్యం! ఆయనే నా జీవితంలో నంబర్ వన్. నా అభిమాన నటుడు ఆయనే! నేనాయన ఆరాధికురాల్ని" అంటూంది మలైకా. మంచిదేకదా!

## "నన్నెవరూ గుర్తుపట్టడంలేదు!"

అంటున్నాడు మోడల్ నుంచి నటుడైన ఆఫ్తాబ్ శివదాసాని. 'మస్త్' చిత్రానికి



టీవీ ఎంతో ప్రాముఖ్య మిచ్చి విపరీతంగా ప్రచారం చేసింది. కానీ పాపం చిత్రం ఫ్లాపైంది. కారణాలు వర్మగారి కెరుకా, జనని కెరుకా! అప్పటిదాకా లోకల్ ట్రెయిన్‌లలో తిరిగే ఆఫ్తాబ్ మిత్రుడికారును అరువు తీసుకుని వెళ్లాల్సొచ్చిందట స్టేటస్ చూడటానికి. అదీ శివార్లలో జరుగుతున్న షూటింగులకు. "కానీ ఇప్పుడు నేను రైల్లో వెళుతున్నా జనానికేమీ తెలీడంలేదు. నేను 'మస్త్' హీరోనని గుర్తించడంలేదు. అంటేవారి ఉద్దేశం నేను ఏ ఖరీదైన కారులోనే తిరుగుతాను గానీ, ట్రెయిన్‌లోనా, అని అయ్యుండవచ్చు. ఒసారి కారులో వెళుతూ పేపర్లమ్ముతున్న అబ్బాయిని పిలిచి అతను పెట్టుకున్న 'మస్త్' లోగో ఎవరిచ్చారని అడిగాను. అందరికీ కాంప్లిమెంట్స్‌గా వచ్చాయన్నాడు. అతనేనన్నడిగాడు మస్తుబాయ్‌వి నువ్వేనా అని. కాదంటే సారీ చెబుతూ వెళ్ళిపోయాడు" అన్నాడు ఆఫ్తాబ్. మరి ఇదేమిటి?

## ఇప్పుడు మార్పులా?

అని ఆశ్చర్య పోతున్నారట సినీ పండితులు. ఎందుకంటే. 'ఖవుఫ్' అనే చిత్రం చాలా కాలంగా నిర్మాణంలో ఉంది.



అందులో సంజయ్ దత్, మనీషా కొయిరాలా హీరో హీరోయిన్లు అని అందరికీ తెలుసు. "గోరీ తూ చలీ కహా?" అనే పాటను కూడా టీవీలో చూపించి హైలైట్ చేసి బాగా ప్రచారం చేశారు. దాదాపు మూడొంతులు చిత్రీకరణ అయ్యాక ఇప్పుడు దర్శకుడు సంజయ్ గుప్తా "నేనిక చెయ్యను!" అన్నాట్ట.

విడుదలయ్యాక కార్డుల్లో "మొదటి భాగం దర్శకుడు సంజయ్‌గుప్తా, రెండో భాగం మరో దర్శకుడు" అని వేస్తారేమోనని నవ్వుకుంటున్నారంతా!

ఎందుకిలాగైందో ఏమో! అసలది అలా ఉంచి ఈ చిత్రం విడుదలవుతుందో లేదోనని కూడా చెప్పుకుంటున్నారు.

## ఎవరిదారి వారిదేనట!

ఈ మధ్య అజయ్‌దేవగన్‌ను ఓ అభిమాని ఇలా అడిగాట్ట. "మీరు, కాజోల్ సినీ రంగంలోనే చక్కని జంట. నా మిత్రులంతా 'దిల్ క్యాకరే' ఇష్టపడకపోయినా, నాకు మాత్రం మీరిద్దరూ జంటగా ఉన్నందువల్లే ఆ చిత్రం బాగుందని అనిపించింది.



అయినా మీతో తప్ప ఇతర హీరోలతో నటించనందట కాజోల్. అన్యాయంకాదా, ఓ ప్రతిభ గల నటిని నిర్బంధించటం?" దానికి అజయ్ "మేమిద్దరం రెండో వారి కెరీర్‌లలో కల్పించుకోము. ఆమె నటించటం ఆమె ఇష్టం. ఆమెకే వదిలేశాను. మా సొంత చిత్రం 'రాజా చాచా'లో మేమిద్దరం నటిస్తున్నాం. ఆ పాత్రకు ఆమె సరిగ్గా సరిపోతుంది కాబట్టి తీసుకున్నాను. రాహుల్ రావైల్ చిత్రంలో కూడా ఆమె నటిస్తోందన్న సంగతి మరవకండి. అందులో నేను హీరోను కాను!" అన్నాట్ట నవ్వుతూ బావుందండీ!

ముతక చూడకు... నిరాయుధుడని సందేహించకు.. నాగాస్త్రానికి నువ్వెయ్యాల్సింది గరుడాస్త్రం కాదు.. మానవాస్త్రం.. దేన్నయినా నిముషాల్లో ఛేదిస్తుంది.. గద్దన్నా పరాకుగా ఉండొచ్చు. అంత సేఫ్ వార్ చెయ్యాలి.. ఏం? చచ్చే వాళ్ళు ఎట్లానన్నా చస్తారు.. ఎవరి రాత వాళ్ళది. అయినా నువ్వు నిమిత్తమాత్రుడివి... మధ్యవయసు ఫిలాసఫీ.

ఇది ఒక్క దయా వృక్షం కూడా లేని కటిక ఎడారి! ఈ విజయదరహాస ఎడారిలో నువ్వో నిప్పు కోడివి. నీ కే ఆర్తనాదాలూ వినిపించవు. ఏ కన్నీటి దృశ్యాలూ కనిపించవు.

పిల్లలకు వయసొచ్చిందా! వాహనం తలుపులు మూసెయ్యండి. సీతాకోక చిలకలు... సిద్ధాంతాల రంగులు.. పట్టాయి జాగ్రత్త.

మీ అమ్మాయి ప్రేమించిందా. చీరెయ్యి ముండని. అనుభూతులా? ఒళ్ళు కొవ్వు!! జాగ్రత్త. మన సమాజం. మన కీర్తి ప్రతిష్టలు... మన వంశం.. మన అంతస్తు.

నీ కొడుకు చర్చలూ, చెత్తా అంటూ స్నేహితుల్తో తిరుగుతున్నాడా? రాత్రుళ్ళు ఆలస్యంగా వస్తున్నాడా?? తోలు తియ్యి. సిద్ధాంతాలేంటి. నాన్సెన్స్! చెప్పు!! నీకు తెలుసుగా!

వినడా? తను కూడా అనుభవించి ఎలా నాన్సెన్సో తెలుసుకోవాలనుకుంటున్నాడా!! తెలుసుకునే లోపల జీవితం అయిపోతుందని చెప్పు. దానికంటే సమాజంలో ఉన్నత స్థానం ముఖ్యమని చెప్పు. నాలుగు రాళ్ళు శాశ్వతమని చెప్పు. అప్పటికీ వినడా? అయితే అన్నం పెట్టొద్దు. గెంటు ఇంట్లోంచి.

కమాన్ వేగం వేగం...

ఎదురుగా ఏదో యాక్సిడెంట్! తలకిందులైన లారీ.. నేల మీద పడిన డ్రైవర్ తల్లోంచి మెల్లిగా మొహం మీదికి కారుతున్న ద్రవం! బతికాడో చచ్చాడో మన కనవసరం. ఏం జరిగినా వాహనం ఆగడానికి వీల్లేదు ఎట్టి పరిస్థితుల్లో...

వేగం... వేగం...

మీ ఆవిడ చచ్చిపోయిందా! వూ! పారెయ్. ఆలస్యం దేనికి?

మమ్మీగా మార్చి దాచుకుంటావా... నో! సమాజం ఒప్పుకోదు. కావాలంటే లోన్ దొరికితే తాజ్‌మహల్ కట్టించుకో... మమ్మీలు గిమ్మీలు జాంతానై.. వూ... విసురు కిందికి.

వేగం లోంచి జారిన నిశ్చల శరీరం!

అతిత్వరలో వాహనాల కింద నలిగి రోడ్డుకు అతుక్కుపోబోయే ఛాయా చిత్రం!!

ఏమిటీ జీవితం! ఇంతేనా... ఇంతేనా...

ఆ సాహచర్యమంతా ఏమయింది?

ఆల్బంలో ఫోటోలన్నీ తెల్లగా పాలిపోయాయేమిటి?? మనిషి లేకపోతే ఫోటోలు కూడా చచ్చి పోతాయా?

భార్య ఏదని దిక్కుల్ని అడుక్కో!

యోగి వేమన నగ్నత్వాన్ని ఒళ్ళంతా తొడుక్కో!!

ఈ జీవితం కఠినాతి కఠినం!

ఈ ప్రయాణం నిరంకుశ స్వైర విహారం!!

వేగం.. వేగం...

పద... పద... స్పీడ్.. స్పీడ్... ఇంకా స్పీడ్..

ఎగిరిపోతున్న క్యాలెండర్ కాగితాలు. తేదీలు... నిముషాలు.. గంటలు.. నెలలు...

సంవత్సరాలు రాలిపోతున్నాయి.

మైళ్ళకు మైళ్ళు కూలిపోతున్నాయి.

ఈ ప్రయాణం సాగుతూనే ఉంది.

జుట్టు ఊడిపోయింది. ఒళ్ళంతా నరాలు తేలిపోయాయి. మొహం నిండా ఎముకలు.

ఓహ్! ఎంతప్రయాణం చేశాను!! యాభై తొమ్మిది సంవత్సరాల దూరం!!!

తలవొంచి యాక్సిలేటర్ మీద ఉన్న నా కాలు వంకచూసుకున్నాను.

నా కాలికి బదులు ఓ ఎండిపోయిన కొయ్య ముక్క! ఆశ్చర్యం!!

చర్మంలాగా దాని చుట్టూ బెరడు!

బెరడా... నా చర్మం?

ఒక్క స్పర్శకు కోటిగొంతుల్ని మొలిపించుకున్న చర్మం.. నా చర్మం... ఏదీ.. ఏదీ...

మైసూర్ శాండిల్‌తో రోజూ తోమి తోమి ఒదిలిన నా చర్మం ఏదీ.. ఏదీ..

నా శారీరక వ్యక్తీకరణ ఏదీ.. ఏదీ...

బావురుమని ఏడవాలనిపిస్తోంది. నేను సంపాదించిందంతా ఇచ్చేస్తాను. నా ఫ్యాక్టరీలు, ఎస్టేట్లూ అన్నీ ఇచ్చేస్తాను. ఎవరైనా నా చర్మాన్ని నా కివ్వగలరా?

నా బాల్యాన్ని నా కివ్వగలరా?

నా యవ్వనాన్ని నా కివ్వగలరా??

పోనీ అవేమీ ఒద్దు. ఈ ఎండిపోయిన తనం నుంచి విముక్తిని ప్రసాదించగలరా?! ఈ కొయ్యబతుకు నేను జీవించలేను.

భగవంతుడొకడే నీకు దిక్కు! ఇన్నాళ్ళూ విగ్రహంగావుగా దేవుడు లేడని...

హే! భగవాన్!! ఈ రసహీన జీవితం నుండి నువ్వే కాపాడాలి!

వేగం తగ్గుతోందేంటి? ఏమయింది??

తొక్కు.. తొక్కు...

.. కానీ యాక్సిలేటర్‌ను చెక్కముక్క తొక్కజాలదు.

వాహనం ఆగిపోయింది.

కింద నేల!

నేల మీద మొదటిసారిగా అడుగు పెట్టాను. ఇంత చల్లగా ఉంటుందా నేల!!

కమ్మటి మట్టి వాసన.

నేను దిగిన మరుక్షణం వాహనం వెళ్ళిపోయింది.

ఎన్నో ఏళ్ళ నా సంబంధం తెగి దూరంగా పోతోంది.

ఎడమవైపు రోడ్డు పక్కన వెల్లకిలా పడుకుని నిదానంగా నా చుట్టూ నాలుగు రాళ్ళు పేర్చుకున్నాను.

●